BBC LEARNING ENGLISH

# How do I…

## How do I give opinions?

*This is not a word-for-word transcript.*

**సౌమ్య**

హాయ్! 'How do I…' కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ Phil కూడా ఉన్నారు.

**Phil**

Hello, everybody. Welcome!

**సౌమ్య**

ఇవాళ మనం అభిప్రాయాలను ఇంగ్లీష్‌లో వ్యక్తపరచడం ఎలాగో తెలుసుకుందాం. ముందుగా, karaoke అంటే కచేరీ గురించి ఇక్కడ కొందరు తమ వ్యక్తిగత అభిప్రాయాలను చెప్తున్నారు. విందాం. మీకు పూర్తిగా అర్థం కాకపోయినా కంగారుపడకండి. నేను మీకు సహాయం చేస్తాను. ఇంతకీ ఎవరు కరోకేలో పాడడానికి సిద్ధంగా ఉన్నారు?

*What do you think about karaoke?*

- *I think (that) it's awful.*
- *Personally, I love it.*
- *In my opinion, it's fine.*

**సౌమ్య**

విన్నారా? మీ ఉద్దేశం ఏంటి? రెండో వ్యక్తి కచ్చితంగా కరోకేలో పాడతారు అని నేను అనుకుంటున్నాను. So Phil, అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ఉపయోగించిన భాషను పరిశీలిద్దామా?

**Phil**

Yes, good idea!

**సౌమ్య**

ముందు, అభిప్రాయం అడగడానికి ఉపయోగించిన ప్రశ్నను పరిశీలిద్దాం. ఎవరినైనా అభిప్రాయం అడగాలంటే 'What do you think about…?' అని మొదలెట్టాలి.


© British Broadcasting Corporation 2018

**Phil**
Yes, and the first person asked about karaoke. Listen and repeat after me:

'What do you think about karaoke?'

**సౌమ్య**

అడిగిన ప్రశ్నకి బదులుగా మొదటి వ్యక్తి ఏం చెప్పారు? ఇక్కడ ముగ్గురూ కూడా వేరు వేరు పద్ధతులలో జవాబిచ్చారు. మొదటి వ్యక్తి 'I think' అని మొదలుపెట్టారు.

**Phil**
Yes, we can say 'I think' or 'I think that' – both are correct.

**సౌమ్య**

తరువాత, ఆమె 'it's awful' అన్నారు. అంటే అస్సలు బాగోదు అని. ఈ పదబంధాన్ని మనకు అస్సలు నచ్చని లేదా బాగోని విషయం గురించి చెప్పడానికి వాడొచ్చు.

**Phil**
That's right, let's practise the first sentence to give an opinion. Listen and repeat:

'I think it's awful.'

**సౌమ్య**

రెండో వ్యక్తి కూడా ఈ విషయమై బలమైన అభిప్రాయమే వ్యక్తం చేసారు. అతనేం చెప్పాడో మీకు గుర్తుందా? 'Personal' అన్నారా? 'Personally' అన్నారా?
*Personally, I love it.*

**Phil**
It was 'personally'.

**సౌమ్య**

Yes, 'personally' అంటే వ్యక్తిగతంగా. ఇతను పాజిటివ్‌గా చెప్పారు. 'I love it' అన్నారు. 'Love' అని వాడితే నిజంగా చాలా ఇష్టం అని అర్థం.


© British Broadcasting Corporation 2018

**Phil**
That's right, let's practise the second sentence to give an opinion. Listen and repeat:

'Personally, I love it.'

**సౌమ్య**

మూడో వ్యక్తి ఏమని చెప్పారు? అతను 'my opinion' అన్నారా? లేక 'in my opinion' అన్నారా?

*In my opinion, it's fine.*

**Phil**
It was 'in my opinion'.

**సౌమ్య**

Yes, 'my opinion' కు ముందు 'in' వాడడం చాలా ముఖ్యం. తరువాత 'it's fine' అన్నారు. అంటే నాకేం అభ్యంతరం లేదు, పాడడం ఆమోదయోగ్యమే అని అర్థం.

**Phil**
We can say 'it's fine' when something is OK. Let's practise the third sentence to state our opinions. Listen and repeat after me:
'In my opinion, it's fine.'

**Phil**
Great, now it's time for some practice!

**సౌమ్య**

సరే, ఇప్పుడు కాస్త ప్రాక్టీస్ చేద్దామా! Phil మిమ్మల్ని ప్రశ్న అడుగుతారు. దానికి జవాబుగా మీకు అస్సలు ఇష్టం లేదు లేదా బాగోదు అని చెప్పండి. 'I think' అని మొదలుపెట్టండి. తరువాత, Phil చెప్పిన వాక్యంతో సరిపోల్చుకోండి.

**Phil**
What do you think about hot weather?

**Phil**
I think it's awful.


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

Did you say the same? ఈసారి 'OK' అని వచ్చేలా జవాబివ్వండి. 'In my opinion' అని మొదలుపెట్టండి.

**Phil**
What do you think about studying English online?

**Phil**
In my opinion, it's fine.

**సౌమ్య**

Well done! అభిప్రాయాలను వ్యక్తపరచడంలో మూడు పద్ధతులను నేర్చుకున్నారు. I think you should practise more by visiting our website. What do you think of our website, Phil?

**Phil**
Personally, I love it.

**సౌమ్య**

I love it, too. Thank you. మరో 'How do I…' కార్యక్రమంలో మళ్లీ కలుసుకుందాం. Bye!

**Phil**
Goodbye!


© British Broadcasting Corporation 2018